# స్వచ్ఛతతోనే సమాజవృద్ధి

**కొండయ్యచెరువు (తాడేపల్లిగూడెం పట్టణం), న్యూస్‌టుడే:** పరిసరాల స్వచ్ఛతతోనే సమాజాభివృద్ధి సాధ్యమని భాజపా జిల్లా కార్యదర్శి కంచుమర్తి నాగేశ్వరరావు అన్నారు. స్వచ్ఛభారత్ వారపుకార్యక్రమంలో భాగంగా స్థానిక 30వ వార్డులోని ప్రత్యేక పురపాలక ప్రాథమిక పాఠశాల వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కంచుమర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పట్టణ ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా దేవదాయ శాఖమంత్రి పైడికొండల మాణిక్యాలరావు లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న దోమలపై దండయాత్రను విజయవంతంగా నిర్వహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కోట రాంబాబు, భాజపా సభ్యులు పేరిచర్ల మురళీకృష్ణంరాజు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కేవీ కృష్ణారావు, చామన సూర్యచంద్రరావు, పురపాలక శానిటరీ ఇన్‌స్పెక్టర్ చక్కా సత్యనారాయణ పాల్గొన్నారు.



**ప్రాథమిక పాఠశాల వద్ద స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న భాజపా సభ్యులు**

---

**సుబ్బారావుపేట (తాడేపల్లిగూడెం పట్టణం), న్యూస్‌టుడే:** కళలను, కళాకారులను ఆదరించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి కంచుమర్తి నాగేశ్వర